

## ఐక్యతగా అసోసియేషన్ అభివృద్ధికి

# కృషి చేద్దాం..

### అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల సంపత్‌కుమార్

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

అందరం ఐక్యతగా, అన్నదమ్ముల్లా కలిసి ఉంటూ ఒక మంచి పవిత్రమైన ఆశయంతో స్థాపించిన ఖమ్మం అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడదామని అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మిరియాల సంపత్‌కుమార్ అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన అసోసియేషన్ మండల మహాసభలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోటు శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ.. తన బ్రతుకు బతికిందే బతుకు కాదనీ, ఎదుటి వారికి సేవ చేస్తూ బతకడమే అసలైన మానవత్వం అని అన్నారు.



గాదె నర్సింహారావు, నేలకొండపల్లి మండల అధ్యక్షులు

సమాజంలో మన జీవిత కాలంలో చేసిన మేలు ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. అందుకే అగ్రి ఎంప్లాయీస్‌గా ఉంటూ కుటుంబ పోషణకు గాను ప్రయివేటు ఉద్యోగాలు చేస్తూ ప్రమాదాలు, అనారోగ్యాలు, ఇతరత్రా కారణాలతో ఇబ్బందుల్లో ఉండి కుటుంబ పోషణ భారమై కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వం చూపేందుకే గుజ్జ అనిల్ నాయకత్వంలో అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్‌ను స్థాపించు కున్నామని అన్నారు. ఒక మంచి ఆశయంతో స్థాపించిన ఈ అసోసియేషన్‌ను అభివృద్ధి పరుచు కునేందుకు సంఘ సభ్యులంతా అన్నదమ్ముల్లా కృషి చేయాలన్నారు. మండల కమిటీలకు జిల్లా కమిటీ అన్నివేళలా అండగా ఉంటూ ముందుకు నడిపిస్తుందన్నారు.



రావెల సురేష్, నేలకొండపల్లి ఉపాధ్యక్షులు



#### మండల నూతన కమిటీ ఏకగ్రీవం

ఆదివారం నేలకొండపల్లిలో జరిగిన అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ నేలకొండపల్లి మండల అధ్యక్షులుగా నరసింహారావు, ఉపాధ్యక్షులుగా రావెల సురేష్‌తో పాటు మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మిరియాల సంపత్ ప్రధాన కార్యదర్శి పోటు శ్రీధర్ పాల్గొని నూతన కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ట్రెజరీగా ఎర్రసంగి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తుమ్మలపల్లి సాయి, ఈసీ మెంబర్లుగా మాలోత్ హనుమ, భూక్య ఉపేందర్, బోయిన బ్రహ్మం, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.